విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 22, ఏప్రిల్- 2024 4 పేజీలు



నారాయణతోనే నగరాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : నెల్లూరు నగరం టిడిపి అసెంబ్లీ అభ్యర్థి నారాయణతోనే సాధ్యమని బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి పేర్కొన్నారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక 47వ డివిజన్లోని కామాటి వీధిలోని శ్రీ సంతాన బాల గోపాలకృష్ణ మందిరంలో ఆ పార్టీ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యశ్వంత్ సింగ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి నీ చూసి ప్రజలందరూ హర్షిస్తున్నారన్నారు. జరగనున్న ఎన్నికల్లో ఎన్డిఏ కూటమిలో 400 ఎంపీ సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు సిటీ అభ్యర్థి పొంగురు నారాయణను, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను ప్రజలందరూ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి అసెంబ్లీ అభ్యర్థి పొంగురు నారాయణ కుమార్తె, సింధు, నెల్లూరు సిటీ బీజేపీ కన్వీనర్ మీడతల రమేష్, బీజేపీ చిన్న బజార్ మండల అధ్యక్షులు జగదీష్, స్థానిక బీజేపీ నాయకులు కార్తీక్, పెంచలయ్య, రాజశేఖర్, చెంగయ్య, ఖాదర్, శివ, నాగేంద్ర, మురళి, ముకేశ్, సుమన్,సాయి, కమల్, ఆకాష్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి నెల్లూరు జిల్లాలో బి-ఫారంలు అందుకున్న టీడీపీ అభ్యర్థులు

వెంకటగిరిలో అభ్యర్థిని మార్చిన టీడీపీ అధినేత చంద్రబాబు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లాకు చెందిన అభ్యర్థులకు బి-ఫామ్లు అందజేశారు. నెల్లూరు జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగాపోటీ చేస్తున్న నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు సిటీ అభ్యర్థి మాజీ మంత్రి పొంగూరునారాయణ, నెల్లూరు రూరల్ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,

కావలి నియో జకవర్గం అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి,ఉదయగిరి నియో జకవర్గ అభ్యర్థికాకర్ల సురేష్, కందుకూరు నియోజకవర్గ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావులు నేరుగా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆదివారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో బి ఫారంలుఅందుకున్నారు. ఆత్మ కూరు, కోవూరు అభ్యర్థులు మాత్రం ఈ సమావేశానికి హాజరుకాలేదు. వారికి నేరుగా బి ఫామ్లుపంపడం జరుగుతుంది. అదేవిధంగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో సర్వేపల్లి నుంచి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, గూడూరు నుంచి పాశం సునీల్, సూళ్లూరుపేట నుంచి నెలవల విజయశ్రీలు బిఫారం అందుకోగా వెంకటగిరి నుంచి ఇప్పటివరకు ప్రచారంలో ఉన్న కురుగొండ్ల సాయిలక్ష్మికి బదులుగా ఆమె తండ్రి మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ పేరును ఖరారు చేస్తూ పార్టీ అధినేత చంద్ర బాబునాయుడు ఆయనకు బీఫారం అందజేశారు.

సచివాలయంలో మద్యం..ఎమ్మెల్యే అరాచకాలకు పరాకాష్ట

- దొంగే దొంగ అన్న చందంగా ఎమ్మెల్యే వ్యవహారశైలి
- నాడు నకిలీ మద్యం కేసు - నేడు సచివాలయం ద్వారా పంపిణీ
- రేషన్ డీలర్ వద్ద సచివాలయం తాళాలపై ఆగ్రహం
- సచివాలయ సిబ్బందిని సస్పెండ్ చేయాలి.. కావలి ఎన్డిఏ కూటమి డిమాండ్

విశాలాంధ్ర - కావలి : సచివాలయంలోనే మద్యం నిల్వ చేయడం, పంపిణీ చేయడం ఎమ్మెల్యే అరాచకాలకు పరాకాష్ట అని ఎన్ డిఏ కూటమి నాయకులు ధ్వజమెత్తారు. కావలి పట్టణంలోని 17వ వార్డు బుడంగుంట సచివాలయంలో 43 మద్యం బాటిల్లు దొరకడం పై కావలి టీడీపీ కార్యాలయంలో ఆదివారం విలేఖరుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, జనసేన పట్టణ కార్యదర్శి పొబ్బా సాయి విఠల్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, డాక్టర్ ఏగూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్ డిఏ కూటమి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి లపై ఎలాంటి కేసులు లేవని, కానీ వైసీపీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, వైసీపీ ఎంపీ అభ్యర్థులపై పలు క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. 420 కేసు కూడా ప్రతాప్ రెడ్డి పై ఉందని గుర్తు చేశారు. నాశిరకం మద్యం కేసులో ఆయన ముద్దాయని తెలిపారు. నిజాయితీ పరుడు అయిన కావ్య క్రిష్ణారెడ్డి పై అవాకులు, చవాకులు మానండన్నారు. ఎన్నికల అఫిడవిట్ లోనే ఎవరు క్రిమినల్ అనేది పొందుపొరచడం జరిగిందన్నారు. కావ్య క్రిష్ణారెడ్డి నిర్వహిస్తున్న ప్రచారంలో ప్రజలు బ్రహ్మరధం పడుతున్నారన్నారు. 43 మద్యం బాటిల్లు సచివాలయంలోనే దొరకడం దారుణమన్నారు. ఒక సచివాలయం తాళాలు ఎవరి దగ్గర ఉండాలి? స్థానిక రేషన్ డీలర్, వైసీపీ నేత వద్ద సచివాలయం తాళాలు ఎందుకు ఉంటాయి? అసలు సచివాలయంలో మద్యం పెట్టడం ఏమిటి? అక్కడ నుండి పంపిణీ చేయడం ఏమిటి? అని ప్రశ్నించారు. సచివాలయం తాళాలు అడ్మిన్ దగ్గర ఉండాలి కానీ, రేషన్ డీలర్ దగ్గర ఉం డటం ఏమిటి? కర్ణాటక ఇతర ప్రాంతాల నుండి ఎమ్మెల్యే మద్యం తెచ్చి డంప్ చేయిస్తున్నారన్నారు. 2014లో

2

ప్రతిపక్ష కూటమిది అనైతిక కలయిక-విజయసాయి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రతిపక్ష కూటమి తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన పార్టీలు కేవలం అధికారం కోసం తప్ప ఆశయం కోసం, లక్ష్యం కోసం ఒక్కటవ్వలేదని, వారి కలయిక అనైతిక కలయికని నెల్లూరు వైఎస్సార్సీపీ లోక్ సభ అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం రామ్మూర్తినగర్ లోని తన కార్యాలయంలో జనసేన ముఖ్య నేతలు ప్రవీణ్, శ్రీకాంత్ లు తమ అనుచరులతో కలిసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు సిటీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎండీ ఖలీల్ అహ్మద్ ల ఆధ్వర్యంలో విజయసాయి రెడ్డి సమక్షంలోపార్టీలో చేరారు. ఈ మేరకువారికి కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ కమ్యూనిస్టు భావజాలం ఉన్న పార్టీగా చెప్పుకొని, బడుగు బలహీన వర్గాలకు ఉన్నత శిఖరాలు ఎక్కిస్తామని చెప్పి చివరకు చంద్రబాబు నాయుడుకి పూర్తిగా తొత్తుగా మారిపోయారని అన్నారు. తమ కష్టాన్ని పవన్ కళ్యాణ్ తాకట్టు పెట్టారని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ నుంచి ఇటీవల జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. అదేటులో శ్రీకాంత్, ప్రవీణ్ పలువురు చేరారని అన్నారు. కావునఓటుట్రాన్స్ఫర్జరగదనిఅన్నారు.ప్రజలుజగన్మోహన్ రెడ్డి సారధ్యంలోని వైఎస్సార్సీపీకి 175కి 175 అసెంబ్లీ స్థానాలు, 25కి 25 పార్లమెంట్ స్థానాలు ఇస్తారన్నారు.రానున్న ఎన్నికల్లో నెల్లూరులో పార్లమెంట్ స్థానంలో పాటు 7 అసెంబ్లీ నియోజక వర్గాలను వైఎస్సార్సీపీ కైవసం చేసుకుంటుందని అన్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లా డుతూ గడిచిన కొద్ది రోజులుగా వైఎస్సార్సీపీ నెల్లూరు లోక్ సభ అభ్యర్థి విజయసాయి రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీలో చేరికలు పెద్దఎత్తున జరుగుతున్నాయనిఅన్నారు.

కాంగ్రెస్ ప్రపంచం ప్రారంభమైంది: చేవూరు దేవకుమార్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:కాంగ్రెస్ పార్టీఎంపీ అభ్యర్థి కొప్పులురాజును అదేవిధంగా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనుఅదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్నటువంటి అభ్యర్థులను గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. 1978 లో ఇందిరా గాంధీని ఒంటరిగా ఒంటరి చేసి అన్ని రాజకీయ పక్షాలు ఏ విధంగా అయితే నేడు అదే విధంగా ఈ ఎన్ డి ఏ కూటమి కాంగ్రెస్ పార్టీ విచ్చిన్న చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు తిప్పి కొట్టేందుకు సిద్ధమైనారని రాహుల్ గాంధీ చేపట్టిన జోడోయాత్రతో బిజెపి ప్రభుత్వానికి భయంఏర్పడిందని దానితోఆయనపైఅక్రమంగాఅన్యాయంగాకేసులుబలాయించిఆయనను రాజకీయంగా దెబ్బతీయాలని ఎన్ని ప్రయత్నాలుచేసినా దేశ ప్రజలు రాహుల్ వెంటే నడుస్తున్నారు అందుకు నిదర్శనమే కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకుజూడో యాత్ర విజయవంతంగాప్రజలుఆదరించారని దేవకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం నెల్లూరు ఇందిరాభవన్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన విద్యార్థి యువజన సంఘాలముఖ్యకార్యకర్తలతో ఆయన సమావేశాన్నినిర్వహించారు. ఈసందర్భంగాజరిగినసభలోఎంపీఅభ్యర్థికే.రాజుమాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న మతతత్వ విధానాలపై ముఖ్యంగా మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందని కామన్ సివిల్ కోడ్ పేరుతో దేశంలో ముస్లిం మైనార్టీలను క్రైస్తవ మైనార్టీల పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టడం జరిగిందన్నారు. అటువంటి పటిష్టమైన నాయకత్వంగల రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయవలసినబాధ్యత మనందరి పైనఉందన్నారు. ఈ ఎన్నికలలో బిజెపి దానిని సమర్థిస్తున్న పార్టీలకు తగినగుణపాఠంచెప్పవలసినఅవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను అక్రమాలను ఎదుర్కొనేందుకు ఇండియా కూటమి బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలన్నారు. షర్మిలనాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని నింపుకోవాలన్నారు. అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల వేళ.. ఎస్పీ ముమ్మర తనిఖీలు



విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆదివారం పొదలకూరు కండలేరు పోలీస్ స్టేషన్లను యస్పి ఆరీఫ్ హాఫిజ్ ఆకస్మిక తనిఖీచేశారు. పొదలకూరు పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీసు, కండలేరు పోలీస్ స్టేషన్, కండలేరు డ్యాం లను ఆకస్మిక తనిఖీ పోలీసు స్టేషన్ల, సర్కిల్ ఆఫీస్ పరిధులు,భౌగోళిక స్థితిగతులు క్రిటికల్పోలింగుస్టేషన్లు తాజా పరిస్థితులు, తదితర వివరాలను తెలుసుకున్నారు.ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉంటూ, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేలా సంసిద్ధంగా ఉండాలని సూచించారు. అక్రమరవాణా,అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. చెక్ పోస్టు వద్దే కాకుండా ప్రత్యామ్నాయదారులపై కూడా నిఘా ఉంచాలనిఆదేశించారు. కండలేరు డ్యాం సామర్థ్యం ఎంత, ప్రస్తుతం ఎన్ని టీఎంసిలనీరు ఉందిపారుదలవిస్తీర్ణం, తదితర వివరాలు తెలుసుకున్నారు. అన్ని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో కేంద్ర సాయుధ దళాలతో రూట్ మార్చ్ నిర్వహించి, ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా నిర్భయంగా వినియోగించుకునేలా భరోసాను కల్పించాలన్నారు. ఆదేశాలు ఎన్నికల ట్రబుల్ మాంగర్స్, రౌడీ షీటర్లను వెంటనే బైండోవర్ చేసి, వారి కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలి. నాన్ బెయిలబుల్ వారెంట్లను సమర్థవంతంగా అమలు చేయాలి.ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంఘించినవారిపై తక్షణమే చట్టపరమైనచర్యలుతీసుకోవాలన్నారు.ఎన్నికల నియమావళిని అందరూ పాటిస్తూ వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి. ఎవరైనాఎన్నికలనియమావళిని అతిక్రమించినట్లు సమాచారం తెలిస్తే సి-విజిల్ యాప్ ద్వారాలేదా టోల్ ఫ్రీ నంబర్112 లకు కాల్ చేసి, పోలీస్స్టేషన్కుసమాచారంఅందించాలని ఎస్పీసూచన చేశారు.

ఎమ్మెల్యే అరాచకాలకు పరాకాష్ట

(మొదటి పేజీ తరువాయి)

నాశిరకం మద్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే పై 420 కేసు ఉన్నది నిజం కాదంటారా? అన్నారు. దొంగే దొంగ అన్న చందంగా ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని అన్నారు. టీడీపీ నేతలు సి విజిల్ ద్వారా పిర్యాదు చేస్తే మద్యం, రేషన్ బియ్యం పట్టుబడటం జరిగిందన్నారు. సచివాలయాలు ప్రజల కోసమా? లేక వైసీపీ నేతల కోసమా? అని ప్రశ్నించారు. ఓడిపోతున్నామన్న భయంతో ఎమ్మెల్యే ఏమి మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదన్నారు. ఆయన అధికారులకు ఫోన్ చేస్తే అధికారులు వచ్చారని మాట్లాడుతున్నారని, ఏ పిర్యాదు అయినా సివిజిల్ యాప్ ద్వారా మాత్రమే స్వీకరిస్తారని ఎమ్మెల్యే కు తెలియకపోవడం దారుణమన్నారు. ఓటమిని స్వీకరించలేక కావ్య క్రిష్ణారెడ్డి అనగానే వైసీపీ నేతలు భయపడుతున్నారన్నారు. నాడు నకిలీ మద్యం కేసు నేడు సచివాలయాల ద్వారా పంపిణీ చేస్తున్నారన్నారు. ఆయన మోసాన్ని, దోపిడీని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ వ్యవహారంలో సచివాలయ సిబ్బంది మొత్తాన్ని సస్పెండ్ చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, దావులూరి దేవకుమార్, పులిమి విజయ్ భాస్కర్ రెడ్డి, బాలవెంకయ్య, మోహన్ క్రిష్ణారెడ్డి, గోపి, శేషారెడ్డి, జనిగర్ల మనోహర్, దాసరి రవి,పాల్గొన్నారు.

ప్రతిపక్ష కూటమిది అనైతిక కలయిక-విజయసాయి రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

జనసేన పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీగాపనిచేసిన ప్రవీణ్,అలాగే బీజేపీ-జనసేనపార్టీల సమన్వయకర్తగా ఉన్న శ్రీకాంత్ తమ మిత్రులు, అనుచరులతో కలిసి పార్టీలో చేరారు.శ్రీకాంత్ మాట్లాడుతూ కమ్యూనిస్టు భావజాలం అని, చెగురువీరా ఆశయాలని చెప్పి చివరకు మత పిచ్చి,కులపిచ్చి ఉన్న పార్టీతోజతకట్టిమాతో వారికి ఓట్లు వేయిస్తున్నాడనిఅన్నారు. కనీసం ఆయన పార్టీలో పనిచేసిన కార్యకర్తలకూ న్యాయం చేయలేదని అన్నారు. అటువంటి వ్యక్తి సామాజిక న్యాయం అంటుంటే ఆశ్చర్యం కలిగిస్తోందని అన్నారు.

సునీతమ్మకు బ్రహ్మరధం పట్టిన ముస్తాపురం పసుపు సైన్యం

విశాలాంధ్ర-అనంతసాగరం: జరగబోయే సావిత్రిక ఎన్నికల ఘడియలు దగ్గరవుతున్న తరుణంలో స్థానికమండలంలోని ముస్తాపురం గ్రామంలో ఆదివారం మండల అధ్యక్షురాలు మునగపాటి సునీతమ్మ ఇంటింటి ఎన్నికల ప్రచారం చేపట్టారు.ముస్తాపురంలో ప్రజలు సునీతమ్మకు బ్రహ్మరధం పెట్టారు.ఈ సందర్భంగా సునీతమ్మ మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో ,రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని యువతకు ఉద్యోగ అవకాశాలు లేక కార్మికులకు ఉపాధి లేక రాష్ట్రం అధోగతి పాలు అయిందని రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కొరకు చంద్రబాబు నాయకత్వాన్ని బలపరుస్తూ ఆత్మకూరు నియోజకవర్గ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిని నెల్లూరు ఎంపీ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డిని సైకిల్ గుర్తుకు ఓటేసి మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర సెక్రటరీ దావా పెంచలరావు, మాజీ మండలాధ్యక్షుడు సుబ్బరాజు,మండల టీడీపీ నాయకులు పాతపాటి మధుసూదన్ రెడ్డి, శివారెడ్డి యావానాయకులు దసరధరాజు తదితరులు పాల్గొన్నారు.

ఊరూ వాడా ఎన్నికల ప్రచార హోరు:మేకపాటి విక్రం రెడ్డి

విశాలాంధ్ర-అనంతసాగరం : ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు జోరు పెంచారు. ఓట్ల వేటను ముమ్మరం చేస్తూ గెలిచాక చేయ బోయే కార్యక్రమాలను వివరిస్తూ ఎన్నిక ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆదివారం అనం తసాగరం మండలంలోని ఏగువపల్లి, గుడి గుంట, చిలకల మర్రి గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆత్మకూరు నియో జకవర్గం వైసీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రజ లలో మమేకమై గడప దాటకుండానే అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందిం చడంతోపాటు రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం శ్రమించే సీఎం జగన్మోహన్ రెడ్డి వైసిపి ప్రభుత్వాన్ని దీవించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యాల సంపూర్ణమ్మ, శోభా వైసిపి నాయకులు బట్రెడ్డి జనార్దన్ రెడ్డి, అక్కుల్ రెడ్డి అంకిరెడ్డి పాల్గొన్నారు.

నారాయణతో జర జాగ్రత్త : పర్వత రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు నగరతెలుగుదేశం పార్టీ అభ్యర్థి పొంగూరునారాయణకు మరొక పేరు ఉందని అది జిల్లాప్రజలకు తెలియదని ఆపేరు ఏమిటో నేను చెబుతాను అని ఆపేరే అబద్ధాల నారాయణ అని నెల్లూరుజిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు చేశారు.పొరపాటున నారాయణకు ఓటేస్తే సామాన్యుడు వెళ్ళి నారాయణను కలవలేరనిమళ్ళీ నాలుగున్నరసంవత్సరంనెల్లూరు వైపు కన్నెత్తి కూడా చూడరని ప్రజలు జాగ్రత్తగుండాలని ఆలోచించిఓటేయాలనిపర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తనదైనశైలిలో నారాయణపైవిరుచుకుపడ్డారు. నెల్లూరునగరంలో అందరికి అందుబాటులో ఉండేసామాన్యుడుసౌమ్యుడు అయిన ఖలీల్నుగెలిపించాలన్నారు. అదేవిధంగా నెల్లూరు నుంచిఢిల్లీ వరకు తనకంటూ ఒకప్రత్యేకగుర్తింపుకాక జాతీయస్థాయిలో జిల్లా అభివృద్ధికి దోహదపడి వ్యక్తి విజయ సాయి రెడ్డి అని కనుక నెల్లూరుప్రజానీకం ఫ్యాను గుర్తుపై ఓటు వేసి తిరిగి మళ్ళా రాష్ట్ర అభివృద్ధికి తోడ్ప డుతూ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయవలసిన అవశ్యకత ఎంతైనాఉందన్నారు.

చంద్రబాబు పేరు గుర్తుకొచ్చే గొప్పపథకం ఏదీ..!

స్వగ్రహాలు చేర్చేందుకు నా సొంత నిధులు అందించాను
పొట్టేపాలెం గ్రామంలో వైసీపీ అభ్యర్థి ఆదాల రోడ్ షో
ఆదాలకు ఘన స్వాగతం పలికిన పొట్టే పాలెం గ్రామస్తులు

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్:చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాలు పాటు రాష్ట్రాన్ని పరిపాలిస్తే ఆ 14 సంవత్సరాలు రాష్ట్రం కరువు కాటకాలతో రాష్ట్రం ఎడారిగా మారిందని వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. కరోనా మహమ్మారి తాండవిస్తు సమయంలో భారతదేశ వ్యాప్తంగా అక్కడక్కడ ఇరుక్కుపోయి ప్రాణభయంతో ఉన్న తెలుగువారిని వారి వారి ప్రదేశాలకు చేరవేసే కార్యక్రమంలో నా సొంత నిధులు ఇచ్చి వారందరిని వారి స్వగృహాలకు పంపడం జరిగిందని, అదే కరోనా కష్టకాలంలో నెల్లూరు జిల్లా ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని రూ.40 లక్షలను జిల్లా ఉన్నతాధికారులకు వారికి కావాలంటే రికార్డుల పరంగా చూసుకోవచ్చని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. . వాళ్ళ లాగా కూరగాయల అంగళ్ళ మీద పడి దౌర్జన్యం చేసి తీసుకొచ్చిన కూరగాయల్లో అమ్ముకొన్న ఘన చరిత్ర వాళ్లదని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ మండలం పొట్టేపాలెం గ్రామంలో ఆదివారం సాయంత్రం నెల్లూరు రూరల్ నియోజ కవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచార రోడ్ షో జనసంద్రంగా మారింది. కొండ్లపూడి సంఘం రాజగోపాలపురం నుండి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి స్థానిక ప్రజలు అపూర్వ స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఎన్నికల ప్రచార రోడ్ షో కు హాజరైన ప్రజలతో పొట్టేపాళెం గ్రామ పురవీధులన్నీ కిక్కిరిసి పోయినాయి. ఎటు చూసినా జనం జనం ఆదాలన్న ప్రభంజనం కనిపించింది. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, రాష్ట్ర వైసీపీ జాయింట్ సెక్రెటరీ వై వి రామిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మల్లెం సుధీర్ కుమార్ రెడ్డి, పొట్టేపాలెం గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు పల్లం రెడ్డి సుధాకర్ రెడ్డి, బండి శ్రీకాంత్ రెడ్డి, అల్లా రెడ్డి రవీందర్ రెడ్డి, పల్లంరెడ్డి శేషురెడ్డి, అల్లారెడ్డి వినోద్ రెడ్డి, దొడ్ల కోటేశ్వరరావు, చింత నాగేంద్ర, ఎదవల వెంకటేశ్వర్లు తదితరులతోపాటు వేమి రెడ్డి అశోక్ రెడ్డి, వేమిరెడ్డి హరికృష్ణ రెడ్డి వేమిరెడ్డి హరిశివారెడ్డి, ఎంపీపీ బూడిద విజయకుమార్ యాదవ్, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, మండల జెసిఎస్ అధ్యక్షులు చేరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు బద్దెపూడి రవీంద్ర, కో-ఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మొబీన, సీనియర్ నాయకులు చెన్నారెడ్డి హరిచంద్రారెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు ముడియాల రామిరెడ్డి కొండేటి శివారెడ్డి కొట్టే పాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా కామ్రేడ్ వలేటి రాఘవులు 3వ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : పట్టణంలోనే సిపిఐ కార్యాలయంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు ఆధ్వర్యంలో దివంగత కామ్రేడ్ వలేటి రాఘవులు మూడవ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు రావుల వెంకయ్య పాల్గొని మాట్లాడుతూ కందుకూరులో పార్టీకి మొట్టమొదటి సభ్యులుగా ఉన్న వ్యక్తి వలేటి రాఘవులని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ కందుకూరులో స్థిరంగా నిలబడిందంటే అందుకు ఆయన చేసిన పోరాటాలే ముఖ్య కారణాలని తెలిపారు. కందుకూరులో ప్రతి ఒక్కరు తన ఇంటి పేరుతో కాకుండా సీపీఐ రాఘవులు అని పిలిచేవారని అటువంటి గొప్ప స్థానం దక్కించుకున్న ఓలేటి రాఘవులు మన మధ్య లేకపోవడం తీరని లోటుని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించే విధంగా ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే రాష్ట్రానికి సిపిఐ సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎంతో అవసరమని ఆయన అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాల కొండయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి తమ పోరాట ప్రతిమ ద్వారా ప్రతి ఒక్కరికి ఓనమాలు నేర్పించిన వ్యక్తి వలేటి రాఘవులని ఆయన అన్నారు. తొలుత రాఘవులు స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వలేటి రాఘవులు కుటుంబ సభ్యులు స్టాలిన్, కోటేశ్వరమ్మ, ప్రమీల, మల్లికార్జున, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై. ఆనంద్ మోహన్, సిపిఐ నాయకులు డి ఆదినారాయణ, ఎం లక్ష్మీనారాయణ, ఎన్. నరసయ్య, కృష్ణ బాబు, రమణయ్య, దుర్గా ప్రసాద్, బాల బ్రహ్మచారి, రాము, జి రాము, జలదంకి రమణయ్య, నరేష్, ఉప్పుటూరు మాధవరావు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలో పట్టుబడ్డ మద్యం సీసాలు

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని 17వ వార్డు బుడంగుంట సచివాలయంలో మద్యం సీసాలు పట్టుబడ్డటం కలకలం రేపింది. స్థానిక తెలుగు దేశం నాయకులు సివిజిల్ యాప్ ద్వారా పిర్యాదు చేయడంతో సమాచారం అందుకున్న ఫ్లైయింగ్ స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు చేపట్టి లేబుల్స్, ట్యాగ్లు లేని 43 మద్యం బాటిల్లను పట్టుకున్నారు.. ఒక గదికి తాళాలు వేసి ఉండటంతో అధికారులు తాళాలు పగులకొట్టి తనిఖీలు నిర్వహించి బాటిల్లు కనుగొన్నారు.. సచివాలయంలోనే మద్యం దాచిపెట్టడం పై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి సచివాలయ సిబ్బంది ఇంకా అధికార పార్టీ నేతల ఆదేశాల మేరకే పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. సచివాలయ సిబ్బంది మొత్తాన్ని అధికారులు సస్పెండ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కరోనా కష్టకాలంలో అండ : కాకాణి

విశాలాంధ్ర-ముత్తుకూరు: కరోనా కష్టకాలంలో సర్వేపల్లి ప్రజలకు అండగా ఉండి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం కృష్ణపట్నం పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కరుణ మహమారిలో సర్వేపల్లి నియోజకవర్గం లోని ప్రతి ఒక్కరికి తన వంతు సహాయ సహకారాలు అందించానన్నారు. సుమారు మూడు కోట్ల రూపాయల నిత్యవసర వస్తువులను సరఫరా చేయడమే కాకుండా, కరోనా పై గ్రామాలలో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఈ నియోజకవర్గ పరిధిలోనికి రారని అలాంటి వ్యక్తి కరోనా కష్టకాలంలో నియోజకవర్గ ప్రజలను కాలికి వదిలేసి హైదరాబాదులో తన నివాసం ఉన్నాడని ఆయన ఎద్దేవా చేశారు. కశపట్నం గ్రామానికి సంబంధించిన సమస్యలు కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని కూడా తిరిగి వైసిపి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక పరిష్కరిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు నెల్లూరు శివప్రసాద్, రాగాల వెంకటేశ్వర్లు, రాగాల కోదండమ్ , ఈదురు శ్రీనివాస్ రెడ్డి,కట్ట సుబ్బయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి, సర్పంచులు వజ్రమ్మ, ప్రతాప్, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లు, నవీద్ భాష తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తాళ్లూరు రాము

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్:వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధిగా తాళ్లూరు రామును నియమించారు. ఈ మేరకు వైసీపీ కేంద్ర కమిటీ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. గతంలో తాళ్లూరు రాము నవ నిర్మాణ సేన వ్యవస్థాపక అధ్యక్షులుగా పనిచేశారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధిగా నియమించారు.. ఈ మేరకు తాళ్లూరు రాము పార్టీ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డికి, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

మా నాన్నను ఆశీర్వదించండి

విశాలాంధ్ర - మనుబోలు : మా నాన్న కాకాని గోవర్ధన్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గం లో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి తన తండ్రిని ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె పూజిత ప్రజలను కోరారు. సర్వేపల్లి నియోజకవర్గం, మనుబోలు గ్రామ పంచాయతీ పరిధిలోని 3వ రోజు ఆదివారం చంద్రమౌళి నగర్‌లో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించినారు. సర్వేపల్లి నియోజక వర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రతి ఒక్కరూ తన తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గంలో సంక్షేమ కార్యక్రమాలతో పాటు అన్ని రకాల మౌలిక వసతులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసిన వ్యక్తి తన తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అని తెలిపారు. 13న జరుగునున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి 3వ సారి సర్వేపల్లి శాసనసభ్యునిగా తన తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను లను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అనితమ్మ ,ఎంపీపీ వజ్రమ్మ, ఎంపీటీసీ రాజేశ్వరి,హరి గోపాల్ రెడ్డి, బొమ్మిరెడ్డి మధు సూదన్ రెడ్డి, భాస్కర్ గౌడ్, కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, కిషోర్ నాయుడు, ముంగర రవీంద్ర రెడ్డి ,దువ్వూరు సుధాకర్ రెడ్డి, వెంకటరమణయ్య గౌడ్, కోటేశ్వరరావు గౌడ్, తుపాకుల గిరి, ఆదిశేషయ్య, వైఎస్ఆర్ జిల్లా సేవాదళ్ సెక్రటరీ గుంజి రమేష్, నాయకులు, మహిళలు భారీగా పాల్గొన్నారు.

తండ్రి గెలుపు కోసం తనయుడి ప్రచారం

విశాలాంధ్ర -కొండాపురం : మండలంలోని సాయిపేట మేజర్ పంచాయతీలో వంద లాది మంది నాయకులు కార్యకర్తలతో జన సందోహం మధ్య కొనసాగుతున్న మేక పాటి రాజగోపాల్ రెడ్డి ఎన్నికల ప్రచారం జైత్రయాత్ర ఆదివారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా తొలిత గుఱ్ఱం పై స్వారి చేస్తూ ప్రజలకి అభివాదం చేస్తూ తండ్రి గెలుపుకు సాయిపేట ఎన్నికల ప్రచారంలో వందలాది మంది యువకుల కేరింతలు మధ్య ముందుకు సాగు తున్న ఉదయగిరి నియోజకవర్గం యువ నేత భవిష్యత్తు తరాల ఆశాకిరణం మేకపాటి అభినవ్ రెడ్డి జై జగనన్న జయహో మేకపాటి జయ జయహో అభినవ్ అన్న అన్టూ హోరెత్తిస్తున్న సాయి పేట యువత జెసీబీ పై నుండి ప్రచార రధం పైకి పూల వర్షం కురిపించి న గ్రామస్థులు మే 13 న జరగనున్న ఎన్నికల్లో జగనన్న సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలమ్టె జగనన్న ప్రతినిధులుగా ఎమ్మెల్యే పోటీ చేయుచున్న మేకపాటి రాజ గోపాల్ రెడ్డి అను నన్ను.. ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డి అన్న ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

రెబల్ అభ్యర్థికి బ్రాహ్మ రధం

17

విశాలాంధ్ర -ఉలవపాడు : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ రెబల్ అభ్యర్థి ఇంటూరి రాజేష్‌కు మండల ప్రజలు బ్రాహ్మ రథం పట్టారు. స్వాతంత్ర అభ్యర్థిగా బరిలో దిగనున్న ఇంటూరి రాజేష్ తన ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రమైన ఉలవపాడులో ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొని రాజేష్ కు మద్దత్తు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పై నమ్మకంతో వచ్చిన ప్రతిఒక్కరికి అండగా ఉంటానని మాజీ శాసనసభ్యులు దివి శివరాం ఆశీర్వాదంతో ముందుకు నడుస్తూ నియోజక వర్గ అభివృద్ధి చేసి ప్రతి ఒక్కరికి అండగా ఉంటాను అని ఆయన తెలిపారు.

భీమవరపాడులో టిడిపి ఇంటింటి ప్రచారం

విశాలాంధ్రకొండాపురం :ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ను గెలిపించాలంటూ మండలంలోని సాయి పేట పంచాయితీ భీమవరపాడు గ్రామంలో మండల కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకారం మాజీ జడ్పిటిసి దామ మహేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి టిడిపి అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్‌ను, ఎంపీ అభ్యర్థి వేమి రెడ్డి ప్రభాకర్ ను గెలిపించాలని అభ్యర్థించారు. చంద్రబాబు సీఎంఅయితేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు వీలుంటుందని అందుకోసం కాకర్ల సురేష్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చాగంటి కృష్ణ చెరుకూరివెంకటాద్రి నాయుడు యారవ కిష్టయ్య తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

అంక భూపాలపురం నుండి టీడీపీలో పది కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర -వలేటివారిపాలెం : మండలంలోని అంక భూపాలపురం గ్రామానికి చెందిన ఒడియ రాజులు ప్రగడనరసయ్య బండారు సోమరాజు బక్కమంతల మాల్యాద్రి ఆధ్వర్యంలో ఆదివారం 10 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని విడితెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వీరందరికీ కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ కండవలుమెడలో వేసి పార్టీలో చేర్చుకున్నారు పార్టీలో చేరిన వారందరికీ రాబోయే రోజుల్లో సముషిత స్థానం కల్పిస్తారని అన్నారు గతంలో వైఎస్ఆర్సిపి పార్టీ మాకు ఇళ్లస్థలాల కొరకు రెండు ఎకరాల భూమి ఇస్తానని మోసం చేశారని అందువల్లే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విడిమేము తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు వారన్నారు. ఎన్నికలలో ఒక్క 1999లో టిడిపికి 29 ఓట్లు మెజార్టీ తప్ప అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్. వైఎస్ కాంగ్రెస్ పార్టీకి200 పైన ఓట్లు మెజార్టీ వచ్చినట్లు లెక్కలు చెబుతున్నాయి ప్రస్తుత సర్పంచి ప్రగడ ఆదిలక్ష్మి భర్త వెంకటేశ్వర్లు వారి పనులు నిమిత్తం హైదరాబాదులో ఉంటుందన్న ఊరికి మొక్కుబడిగావచ్చి వెళుతున్నందున పార్టీకి కొంత నష్టం జరుగుతుందని ఆ గ్రామంలో గుసగుసలాడుతున్నారు. సర్పంచ్ భర్త అందరిని కలుపుకోవడంలో

విఫలమయ్యారని ఆ పార్టీలో గుసగుసలు మొదలయ్యాయి. ఇటీవల బుర్ర మధుసూదన్ యాదవ్ ఎన్నికల పర్యటనకి వచ్చిన సందర్భంగా రెండు గ్రూపులుగా విడిపోయి బల ప్రదర్శన చేసిన సందర్భాలు ఉన్నాయి ఇటు మండల పార్టీ కానీ వైఎస్ఆర్సిపి అభ్యర్థి మధుసూదన్ యాదవ్ గాని ఆ గ్రామం పై దృష్టి పెట్టన యెడల మళ్లీ 1999 మెజార్టీ రిపీట్ అయ్యే అవకాశాలు ఉన్నాయని ఆ గ్రామ ప్రజలు గుసగుసలాడుతున్నారు ఎన్నికలవేళ సర్పంచ్ గ్రామం లో అందుబాటులోలేకపోవడం కారణంగా మెజార్టీ తగ్గేదానికి అవకాశం ఉందని ఆ గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.

ఓటుహక్కుపై అవగాహన

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : దేశంలోని ప్రజలకు ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తూ, ఓటు వినియోగించుకునేలా ప్రేరేపించేందుకు తమ సంస్థ నూతన మల్టీమీడియా ప్రచారాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని బంగూర్ సిమెంట్ ఎండి నీరజ్ అఖౌరీ పేర్కొన్నారు. ఆదివారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ విజయవంతమైన సాలిడ్ ఘర్ ప్రచారానికి సరికొత్త కొనసాగింపుగా ఓట్ సాలిడ్, దేశ్ సాలిడ్ అనే నినాదంతో నూతన ప్రచార చిత్రాన్ని విడుదల చేయటం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నదే తమ ధ్యేయమన్నారు. అలాగే ఇది సామాజిక సంక్షేమానికి కూడా ఉపకరిస్తుందని స్పష్టంచేశారు. ఈ నూతన ప్రచార చిత్రంలో బాలివుడ్లో పేరొందిన స్టార్ సన్నీడియోల్ నటించారన్నారు. అలాగే ఓటు హక్కును వినియోగించుకున్న ప్రతి ఓటరుకూ తమ సంస్థ తరపున కేజీ సిమెంట్ ఉచితంగా అందించనున్నామని పేర్కొన్నారు. ఈ మహాయజ్ఞంలో స్థానిక ఎన్జిఓలు కూడా పాలుపంచుకోవాలన్నారు.

మూడవరోజు పూజితమ్మ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలులో వైసిపి రాష్ట్ర నాయకులు కడివేటి చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆది వారం మూడవరోజు కాకాని పూజితమ్మ ప్రచారం నిర్వహి స్తున్నారు. ఈ సందర్భంగా ఆమె కెఆర్‌పురం ,చంద్ర మౌళి నగర్ కాలనీ,బీసీ కాలనీ, లలో ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు. చంద్రమౌళి నగర్ గిరిజన కాలనీలో వైసిపి నాయకులు దాసరి మహేంద్ర వర్మ ,యూత్ నాయకులు తుపాకుల గిరి, వార్డ్ మెంబర్ వెంకట రమణమ్మ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజేశ్వరి ,దువ్వూరు సుధాకర్ రెడ్డి, ముంగర రవీంద్రరెడ్డి కోటేశ్వర్ గౌడ్, వెంకటరమణయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమికి మద్దతుగా ఎమ్మార్పీఎస్ ప్రచార కమిటీ-చింత గుంట

విశాలాంధ్ర - రాపూరు : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అద్యక్షులు మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, జిల్లా నాయకుల సూచనలతో వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని రాపూరు మండలంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి చింతకుంట అంకయ్యమాదిగ ఆధ్వర్యంలో ప్రచార కమిటీ నియమించింది. కమిటీ ప్రధాన కార్యదర్శిలుగా చిం తగుంట రాజా, సర్వేపల్లి కోటయ్య శేషం రమణయ్య, కార్యదర్శులు పచ్చిగళ ప్రేమ్ మల్లారపు చక్రికూని పోగు మల్లి అశోక్, ఈ కమిటీ రాపూరు మండల పరిధిలోని 21 పంచాయతీల్లో ఉండబడే సుమారు 40 మాదిగ పల్లెలను తిరిగి గత ప్రభు త్వం మాదిగలకు చేసిన మోసాని వివరిస్తూ ఎన్డీఏ కూటమి బలపరిచి ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల రామ కృష్ణ ని గెలుపు మాదిగల గెలుపు అ నే నినాదంతో ఈ కమిటీ పని చేయ డం జరుగుతుందని రాపూరు మం డల ఎంఆర్ పిఎస్ ఇంచార్జీ చింత గుంట అంకయ్య మాదిగ తెలియ జెసారు.

ఐదేళ్లకొకసారి దేశం కోసం ఐదు నిమిషాలు ఓటు: బీజేపీ జిల్లా నేత బోలా శీను

విశాలాంధ్ర -మనుబోలు : సార్వత్రిక ఎన్నికల్లో పరులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బిజెపి జిల్లా నేతను బోలా శీను కోరారు.ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో ఓటు హక్కుపై చైతన్యం కలిగించడానికి ఎన్నికలన్నారు. ఆదివారం కాగితలపూరు లో తమ నివాసం వద్ద విలేకారులతో మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది. దేశ పౌరులైన మనకు రాజ్యాంగం అనేక హక్కులను కల్పించిందన్నారు. అలాగే ఈ ప్రజాస్వామ్య దేశంలో జరిగే ఎన్నికల్లో ఓటు వేయడం పౌరులుగా మన ప్రధాన బాధ్యతని,ఐదు సంతవత్సరాలకు ఒకసారి మన దేశం కోసం ఐదు నిమిషాలు కేటాయించడానికి సాధ్యమవుతుంది కదా. ఓటు హక్కును వదులుకోవద్దని ప్రతి ఒక్కరినీ అభ్యర్థిస్తున్నా. గర్వంగా ఓటు వేద్దాం. నా ఓటు నా వాయిస్" అని అన్నారు..దేశంలో ప్రభుత్వాన్ని ఎన్నుకునే గొప్ప అవకాశం ప్రజలకు ఉందని అందుకే రాజ్యాంగంలో 'భారత ప్రభుత్వం ప్రజలచే, ప్రజల కొరకు' అని రాసుందని తెలిపారు.

ఘనంగా మానుగుంట మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఓలేటివారిపాలెం : ఓలేటివారి పాలెం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మానుగుంట మహేందర్ రెడ్డి 66వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్న వైసీపీ కార్యకర్తలు నాయకులు, శ్రేయోభిలాషులు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. కందుకూరు నియోజకవర్గానికి ఉన్నప్పుడు మినిస్టర్గా ఉన్నప్పుడు వారు అందించిన సేవలు నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన విధానం అనుసరించే మార్గాలు చాలా గొప్పవని పలువురు నాయకులు కొనియాడారు. మాలకొండ లక్ష్మీ నరసింహ దేవాలయం కానివ్వండి, కందుకూరు అంకమ్మ తల్లి దేవస్థానం, జనార్ధన స్వామి దేవాలయం వారు చేసిన కృషి ప్రజల హృదయాలలో చెరగని ముద్రలా ఉంటుంది. చుండి నుండి పోల్నిచెరువు వరకు రహదారి నిర్మాణం, నియోజకవర్గం వరకు త్రాగునీటి సరఫరా, కందుకూరులో 20 కోట్ల వ్యయంతో డ్రైనేజీ నిర్మాణం మోడల్ స్కూల్ నిర్మాణం పోలినేని పాలెంలో బాలికల స్కూల్ నిర్మాణం ఇలాంటి మరెన్నో చరిత్రలో నిలిచిపోయే ప్రజలకు మేలు జరిగే కార్యక్రమాలు మానుగుంట మహేందర్ రెడ్డి చేశారు. కందుకూరూ నియోజకవర్గ అభివృద్ధి మహేందర్ రెడ్డి కృషి ఫలితం అని ఓలేటివారిపాలెం వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు పరిటాల వీరస్వామి వైసీపీ సీనియర్ నాయకులు కాకు వెంకటస్వామి, హరి బ్రహ్మారెడ్డి చింతలచెరువు నారాయణరెడ్డి వైసిపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇంటూరి

విశాలాంధ్ర-ఒలేటివారిపాలెం: మండలం సింగమనేనిపల్లె గ్రామానికి చెందిన నవులూరి రత్తయ్య చెంచమ్మ దంపతుల కుమారుడు వంశీ వర్ధన్ కు కందుకూరు పట్టణం ముప్పరాజు కోటేశ్వరరావు విజయలక్ష్మి దంపతుల ఏకైక కుమార్తె శ్రీకళతో వివాహం జరిగింది. వెంగమాంబ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ వివాహ వేడుకలకు కందుకూరు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి ఇంటూరి రాజేష్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

బీఫామ్ అందుకున్న కాకర్ల సురేష్

విశాలాంధ్ర-ఉదయగిరి : ఉదయగిరి నియోజకవర్గం శాసనసభ తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బి ఫామ్ అందుకున్నారు ఆదివారం అమరావతిలో జరిగిన కార్య క్రమంలో కాకర్ల అభ్యర్థత్వం ఖరారు అయిన నేపథ్యంలో బి ఫామ్ అందుకున్నారు. సోమవారం వింజమూరు మండలం బొమ్మరాజు చెరువులోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాల యం నుంచి ఉదయం 8 గంటలకు ర్యాలీగా బయలుదేరి మధ్యా హ్నం 12 గంటలకు ఉదయగిరి తాసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేస్తారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం లోని ఎనిమిది మండలాల తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ అభి మానులు తదితరులు భారీ సంఖ్యలో హాజరై నామినేషన్ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కాకల సురేష్ కోరారు.

కాంగ్రెస్ గూటికి అక్కంపేట కిరణ్ రెడ్డి

విశాలాంధ్ర-మనుబోలు:అనుకున్న విధంగానే నెల్లూరు పార్లమెంటు పరిధిలోనే, కోవూరు శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన ఢిల్లీ అది ష్టానం.ఆదివారం ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ విడుదల చేసిన జాబి తాలో కిరణ్ రెడ్డికి దక్కిన చోటు. సోమవారం ఉదయం 9గం లకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చేతుల మీదుగా బి ఫార్మ్ తీసుకోనున్న కిరణ్ కుమార్ రెడ్డి.మనుబోలు మండలంలో అక్కంపేట గ్రామ సర్పంచ్ స్థాయి నుంచి జాతీయ పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థిగా చోటు దక్కించుకున్న కిరణ్ కుమార్ రెడ్డికి, వైయస్ రాజేఖరరెడ్డి కుమార్తె, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి గారి అండదండలు మెండుగా ఉండటంతోనే ఇది ఇది సాధ్యమై ఉంటుందంటున్న రాజకీయ విశ్లేషకులు.అతనికి నియోజక వర్గంలో పార్టీల కతీతంగా అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల రాజు పర్యటనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర- కందు కూరు రూరల్ : నెల్లూరు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఐఏఎస్ అది కారి కొప్పుల రాజు కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా తేదీ 25 26 27 తేదీలలో సుడిగాలి పర్యటనలు నిర్వహిస్తారని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ విలేకరుల సమావేశంలో తెలిపారు.కందుకూరు స్థానిక పార్టీ కార్యాలయంలో కందుకూరు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గౌస్ మొయిద్దీన్ ,, సి పి ఐ నియోజకవర్గ ఇన్చార్జ్ బూసి సురేష్ బాబు సిపిఎం నేతలతో ఎస్కే గౌస్ కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీపతి సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కందుకూరు నియోజకవర్గానికి విడదీయరాని బంధం ఉందని యువనేత రాహుల్ గాంధీ కి అత్యంత సన్నిహితుడైన మాజీ ఐఏఎస్ అధికారి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు కొప్పుల రాజు నెల్లూరు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కందుకూరు ప్రజల ముందుకు రావడం కందుకూరు ప్రజలు చేసుకున్న అదృష్టమని కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టబోతుందని కేంద్ర నిధులతో కందుకూరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం రాజుగారు చేస్తారని అందుకు నెల్లూరు జిల్లా కలెక్టర్ గా పనిచేసిన సమయంలో అనేక వేల మందికి ఉద్యోగాలు,ఉపాధి అవకాశాలు కల్పించిన మహోన్నత వ్యక్తి రాజుని కాబట్టి రేపు జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో కొప్పుల రాజు ని ఎంపీగా,గౌస్ మొయిద్దిన్ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఈ సందర్భంగా కందుకూరు ప్రజలను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఎం ఆప్ అనేతలతోపాటు యువజన కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

వెంగళ రావు నగర్ లో వైసీపీ ఖాళీ

30 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరిక..!

విశాలాంధ్ర-ఉదయగిరి :మండల పరిధిలోని వెంగళరావు నగర్ కు చెందిన 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తమ్ముడు కాకర్ల సునీల్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ మన్నేటి వెంకటరెడ్డి కాకర్ల సునీల్ తెలుగుదేశం కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. దీంతో వెంగళరావు నగర్ వైసిపి ఖాళీ అయింది. గ్రామం మొత్తం తెలుగుదేశంలో చేరింది. అదేవిధంగా తిరుమలాపురం పంచాయతీ వాలంటీర్ తన పదవికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఇదే కోవాలో మరి కొంతమంది వాలంటీర్లు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. మేము సైతం తెలుగుదేశం అంటే అంటూ ఆదరభిమానాలు అందిస్తున్నారు. ప్రజా సేవకుడు, అభాగ్యుల కాకర్ల సురేష్‌కు నియోజకవర్గంలో రోజురోజుకీ ఆదరణ పెరిగిపోతుంది. తెలుగుదేశం జిందాబాద్ అంటూ గ్రామాలు గ్రామాలు తరలివస్తున్నాయి. తెలుగుదేశం వేగానికి తట్టుకోలేక వైసీపీ తల్లకిందుల వుతుంది. ఈ వేగం ఇలాగే కొనసాగితే 50 వేల మెజార్టీ వస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కాకర్ల సేవలను కొనియాడుతున్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బయన్న గానుగ పెంట ఓబుల్ రెడ్డి నారాయణరెడ్డి ఉప సర్పంచ్ తదితరులు ఉన్నారు.

ఆత్మీయ సమావేశంలో మాజీ ఎంపీ, ఎమ్మెల్యే మేకపాటి

విశాలాంధ్ర -మర్రిపాడు: పొం గూరు కి చెందిన వ్యాపారవేత్త గోవా శ్రీనివాసులు రెడ్డి నివాసం లో ఆదివారం ఆత్మీయ సమా వేశం జరిగింది. ఈ సమా వేశంలో ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, మాజీ పాం ర్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా మండలం లోని రాజకీయాల పై చర్చించారు.అనంతరం గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో వరిగడ్డి వాము, పొగాకు పూర్తిగా దగ్ధమైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నష్టపోయిన రైతును పరామర్శించి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.గోవా శ్రీనివాసులు రెడ్డి ఏర్పాటు చేసిన ప్రత్యేక అల్పాహార విందులో మాజీ ఎంపీ, ఎమ్మెల్యే పాల్గొని కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో భీమవరం సొసైటీ అధ్యక్షులు సోమల మాధవరెడ్డి, వైసీపీ మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు,ఏపిలగుంట ఎంపీటీసీ సభ్యులు హాజరత్ రెడ్డి,వైసిపి నాయకులు పెంచల్ రెడ్డి,మౌలాలి,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

సన్నారెడ్డి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :జన్మదినాన్ని జరుపుకుంటున్న మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు, మానుగుంట మహీధర్ రెడ్డి అభిమానులు తమ ప్రియతమ నాయకుని పేరు మీద పలు సేవా కార్యక్రమాలు నిర్వహిం చారు. ప్రజాసేవ లో తన వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వర్తించే సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ అధినేత సన్నారెడ్డి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా కోవూరు రోడ్డులో బొగ్గుల సంఘం, ఇప్పగుంట రోడ్డులో మార్కెట్ యార్డు వెనక భాగంలో వెనుక భాగంలో ఉన్న 100 కుటుంబాలకు పౌష్టికాహారం తో కూడిన భోజనం అందించడం ద్వారా తమ ప్రియతమ నాయకుని జన్మదినాన ఆయన ఆదర్శాలను అందరించి తమ అభిమానం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో దండే రమేష్, తోట దీపు, దాసు మాస్టర్ మరియు మానుగుంట మహీధర రెడ్డి అభిమానులు కీలకంగా పాల్గొని సమర్థవంతంగా నిర్వహించారు.

రాపూరు గ్రామదేవత రాపూరమ్మ కొలుపు (జాతర) పొంగళ్ళు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు గ్రామ దేవత రాపూరమ్మ కొలుపు (జాతర)వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఉదయం నుండే అమ్మవారికి పొంగళ్ళు ,మొక్కు బడి తీర్చు కోనెవారు పొంగళ్ళు పెట్టి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. కోర్కలు తీర్చమని మొక్కుకోనె వారితో రాపూరమ్మ ఆలయ ప్రాంగణం రాపూరమ్మ నామ స్మరణతో భక్తులు పోటెత్తారు. సాయంత్రం 6 గంటలకు రాపూరమ్మను పూలలంకరణతో ట్రాక్టర్‌లో సుం దరం వధనంగా రకరకాల పూలతో అలంకరించారు. మిరిమెట్లు గొలిపె విద్యుత్ అలంకరణలతో,మంగళ వాయిద్యలు, వివిధ రకాల వాయిద్యాల నడుమ,యువత ఉత్సహ కెరింతల నడుమ రాపూరు పురం వీదుల్లో ,అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ కమిటి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. ఈ మహత్తర కార్యక్రమానికి మాకు సహకరించి దాతృత్వం వహించిన దాతలకు, మాకు సహకరించి ఈ మహత్తర కార్య క్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక అభి నందనలు తెలిపారు. రాపూరమ్మ తల్లి చల్లని దీవెనలు కృపా కటాక్షాలు అందరికి కలగాలని ఆలయ కమిటీ తెలియజేసింది.

పెంచలకోనలో శ్రీవారికి వసంతోత్సవాలు-సాగర్ బాబు

విశాలాంధ్ర - రాపూరు : రాపూరుమండలంలోని, శ్రీపెంచలకోన క్షేత్రంలో రెండవ రోజు ఆదివారం శ్రీవారి వసం తోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం గం.8 గం లకు విశేష పూజలు, అగ్ని ఆరాధన, ఉ.10 లకు స్నాపన తిరు మంజనం, సా.5 గం లకు విశేష పూ జలు, అగ్ని ఆరాధన,సా.5లకు శేష వాహన సేవ ప్రధానార్చకులు, వేద పండితుల మంత్రోచ్చరణలతో వైభ వంగా నిర్వహించారు. భక్తులకు ఎటువంటి లోటుబాటు లేకుండా క్యూలైన్లు ఏర్పాట్లు చెసి, మంచినీటి సరఫరా, అన్నదానం మొదలగు కా ర్యక్రమాలు ఉప కమిషనర్, కార్యనిర్వాహణాధికారి కెవి సాగర్ బాబు ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు.

ఎన్నికల గుర్తులకూ ఓ చరిత్ర ..!

- గుర్తుల చిత్రకారుడు ఎం.ఎస్.సేథి
- జంతువుల గుర్తులపై నిషేధం



విశాలాంధ్ర - కొండాపురం : దేశంలో తొలి సార్వత్రిక ఎన్నికలు 1951-52 లో జరిగాయి. దేశంలో అప్పట్లో నిరక్షరాస్యులు ఎక్కువగా ఉండేవారు. అక్షరాస్యత కేవలం 18 శాతం మాత్రమే ఉండేది. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను సామాన్య ప్రజలు సులభంగా గుర్తించుకోవడం ఎలా అనే ప్రశ్న తెరపైకి వచ్చింది. ఈ ప్రశ్న నుంచి పుట్టిందే పార్టీలకు, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు. అప్పటినుంచే ఎన్నికలలో గుర్తుల ప్రచారం ముఖ్య పాత్ర పోషిస్తున్నాయి. ఈ ఎన్నికల గుర్తులకు రూపమిచ్చిన చిత్రకారుడు ఎం.ఎస్.సేథి. కేం ద్ర ఎన్నికల సంఘంలో పని చేసిన ఆయన1950 నుంచి 19 92లో పదవి విరమణ చేసే వరకు సేథి బృందం సామాన్య లు గుర్తించే విధంగా రోజువారి జీవితాలతో ముడిపడి ఉన్న అనేక బొమ్మలను హెచ్ పీ పెన్సిల్ సాయంతో గుర్తులుగా చిత్రీకరించారు. ఇప్ప టికీ వారు గీచిన చిత్రాలనే ఎన్ని కలలో గుర్తు లుగా వినియో గిస్తున్నారు. జంతువుల బొమ్మ లైన ఏనుగు, సింహం కోడిపుంజు మినహా మిగతా ఏ జంతువు బొమ్మను ఎన్నికల గుర్తుగా కేటాయించరు. గతంలో జంతు వులు బొమ్మలను ఎన్నికల గుర్తులుగా కేటాయించడం వల్ల ఆ జంతువులు వేధింపులకు గురికావాల్సి రావడం విమర్శలకు దారి తీసింది. దీంతో జంతువుల బొమ్మలను ఎన్నికల గుర్తులుగా వినియోగిం చడాన్ని ఎన్నికల సంఘం నిషేధించింది.